# ఒక ఓ.సి. వేధ

బొడ్డా వేణుగోపాల్

నేను ఆరవ తరగతిలో వున్నప్పుడు మా సైన్సు మాస్టారు వల్ల నాకు మొట్టమొదటిసారి 'తరగతుల' మధ్య భేదం తెలిసింది. తరగతిలో చేరిన నెల రోజులకి మా క్లాస్ లీడర్‌ని ఎన్నుకోవాల్సి వచ్చింది. మరి ఆ నెల రోజుల్లో నా మంచితనం ఏం తెలిసిందో ఏమో అందరూ తమ లీడర్‌గా నన్నే సపోర్టు చేసి ఎన్నుకున్నారు. ఇదంతా మా ఇంగ్లీషు మాస్టారి ఆధ్వర్యంలో జరిగింది. తరువాత పీరియడ్‌లో వచ్చిన సైన్సు మాస్టారు 'క్లాస్ లీడర్'గా ఎవర్ని ఎన్నుకున్నారని అడిగాడు. నేను ఆనందంగా లేచి నిల్చున్నాను.

నన్ను చూడగానే "నువ్వా!" అన్నాడాయన నిరసనగా.

"మీ నాన్న ఏం పని చేస్తాడు?" అడిగాడాయన.

"ఫలానాఫీసులో గుమాస్తా సార్?" అన్నాను వినయంగా నేను.

"ఈ తవిటి మొహమోడ్ని కాకపోతే వేరే వాడ్ని ఎన్నుకోకూడదా?" అన్నాడాయన అకారణంగా మిగతా వాళ్ళతో.


నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

రాము, శ్యాములను లేపి "మీరు నిలబడి వుంటే తప్పకుండా గెల్చేవారు కదా?" అని ఆప్యాయంగా అన్నాడు.

వాళ్ళు వేసే ఖరీదైన బట్టలు, వాళ్ళ "క్లాస్"- ఆయన ప్రవర్తనకు కారణమనే సంగతి నాకు అర్థం కావడానికి కొంత కాలం పట్టింది.

నేను పదవ తరగతిలో వున్నప్పుడు మా కుటుంబం అనుభవించిన దారిద్ర్యం నా జీవితంలో మర్చిపోలేను. తీవ్ర అనారోగ్య కారణంతో మా నాన్న మంచ మెక్కడంతో ఆయన మందులకే ఎక్కడి సబ్బా చాలేది కాదు. ఉన్న డబ్బుతో అమ్మ సంసారాన్ని గుట్టుగా లాక్కొచ్చేది. నూకలన్నం. ఏదో ఒక పచ్చడితో రోజు గడిచిపోయేది. మేము నలుగురు పిల్లలం. ఇద్దరు మగ, ఇద్దరు ఆడ. మాలో ఎవరైనా ఒక రోజు కడుపు నొప్పితోనో, కాలు నొప్పితోనో అన్నం వద్దంటే ఆ అన్నం కోసం మిగిలిన ముగ్గురు పోటీ పడేవాళ్ళు. అప్పుడు నా జీవితంలో మొదటిసారి అనుకున్నాను. 'నేను పెద్దయ్యాక డబ్బు కోసం, తిండి కోసం ఈ విధంగా బాధ పడకూడదు' అని.

నేను ఇంటర్మీడియెట్ కొచ్చేసరికి నూనూగు మీసాలొచ్చాయి. రంగు రంగుల చొక్కాలు, రకరకాల ప్యాంట్లు వేసుకొని మా ఫ్రెండ్సందరం గ్రూపుగా కాలేజికి వెళ్ళే వాళ్ళం. అప్పుడు మా స్థితి కాస్త మెరుగులో వుంది. నా ఫ్రెండ్సందరూ అమ్మాయిలకు తలా ఒక ముద్దు పేరు పెట్టుకొని పిలుచుకునే వారు. ప్రతి శుక్రవారం అందరూ గుడికి వెళ్ళేవారు. భక్తితో కాదు అమ్మాయిల మీద రక్తితో. అందంగా అలంకరించుకొని వయ్యారంగా వెళ్ళే అమ్మాయిల వెనుక బాడీగార్డుల్లా వెళ్ళి, మళ్ళీ జాగ్రత్తగా వాళ్ళను ఇంటి దగ్గిర దిగబెట్టి ఆనందంగా తిరిగి వచ్చేవారు. వాళ్ళ పిచ్చి ఆనందం చూసి నాకు ఆశ్చర్యమేసేది.



కానీ ఆ విధంగా అమ్మాయిలను చూడడంలో కలిగే "థ్రిల్" 'డిగ్రీలో చేరిన తర్వాతగానీ నాకు అర్థం కాలేదు. అప్పుడప్పుడే వికసిస్తున్న మొగ్గలు, అందమైన ఆడపిల్లలు సమానమన్న నగ్నసత్యాన్ని అంత ఆలస్యంగా తెలుసుకున్నందుకు నన్ను నేనే తిట్టుకున్నాను. అప్పటి నుండి నా కళ్ళు అమ్మాయిల కేసి అతుక్కుపోయేవి. కొందరికి అందం కళ్ళల్లో వుంటుంది. కొందరికి పెదవుల్లో వుంటుంది. కొందరికి ఎత్తైన వక్షద్వయంలో వుంటుంది. కొందరికి అందమైన నడుములో, మరికొందరికి విశాలమైన జఘనంలో వుంటుంది. టోటల్‌గా చెప్పాలంటే అందంలేని ఆడదే భూమి మీద లేదనిపించేది.

నేను కేవలం చూపులకే పరిమితమైపోయేవాడిని. అందరూ చెట్టాపట్టాలేసుకొని 'చల్ మోహనరంగా!' అంటూ క్లాసులెగ్గొట్టి సినిమాలకు వెళ్ళేవారు. నేను మాత్రం చకోరపక్షిలా ఒంటరిగా తిరిగే వాడ్ని. ఒకరోజు ధైర్యం చేసి ఒక అమ్మాయిని సినిమాకి పిలిచాను. ఆ అమ్మాయి వెంటనే ఒప్పుకుంది. రికార్డు కొనాలని చెప్పి అమ్మదగ్గర పదిరూపాయలు తీసుకొని ఆ అమ్మాయితో సినిమా హాలు చేరుకున్నాను. ఇంకా టైముండడంతో "హోటల్‌కెళ్దాంరండి" అంటూ ఆ అమ్మాయి నన్ను హోటల్‌కి లాక్కెళ్ళింది. అక్కడ ఆ పదిరూపాయలు హారతి కర్పూరం అయ్యింది.

మళ్ళీ సినిమా హాలు దగ్గరికెళ్ళేసరికి టికెట్లు ఇస్తూ వున్నారు. "తొందరగా వెళ్ళి టికెట్లు తీసుకురండి" అంటూ ఆ అమ్మాయి నన్ను తొందరచేసింది. ఏం చెప్పాలో అర్థం కాలేదు నాకు. నెమ్మదిగా చెప్పాను "నా దగ్గర డబ్బులు లేవని". అప్పుడు ఆ అమ్మాయి చూసిన చూపు నా జీవితాంతం మర్చిపోలేని, మరపురాని చూపు.

"డబ్బుల్లేకుండా నన్ను సినిమాకెందుకు పిలిచావ్?" ఆ అమ్మాయి వురిమింది.


"అది...అది" తడబడ్డాను నేను.

"జేబులో చిల్లిగవ్వ వుండదు గానీ పెద్ద ఫోజులు..ఛీ" అంటూ ఆ అమ్మాయి విసురుగా వెళ్ళిపోయింది. నా తల పాతాళంలోకి కూరుకుపోయింది. నేను మళ్ళీ అనుకున్నాను 'లెక్కలేనంత డబ్బు సంపాదించాలని.'

నేను డిగ్రీ ఫస్ట్ క్లాస్‌లో పాసయినప్పుడు ప్రపంచాన్ని జయించిన చక్రవర్తిలా ఎంతో ఆనందించాను. అప్పుడు అమ్మ తను దాచిపెట్టిన డబ్బు తీసి కొత్త వాచీ, కొత్త బట్టలు కొన్నప్పుడు ఆశ్చర్య పోయాను. వెంటనే మంచి ఉద్యోగంలో చేరి అమ్మా, నాన్నలను సుఖపెట్టాలనే ఆశ(యం) నాలో బలపడింది.

ఉద్యోగాల వేటలో పడ్డాను. ఉద్యోగం దొరకలేదు కానీ రోజూ టౌన్ బస్సులో కనిపించే అమ్మాయి ప్రేమలో పడ్డాను. మా ప్రేమతోపాటు నా నిరుద్యోగ సీనియారిటీ పెరుగుతూ వచ్చింది. ఒక రోజు ఆ అమ్మాయి పెళ్ళి ప్రసక్తి తెచ్చింది. నా గుండె గతుక్కుమంది. ఉద్యోగం వచ్చేవరకు ఆగమన్నాను. ఉద్యోగం ఎప్పుడొస్తుందని అడిగింది. సమాధానం నాకు తెలిస్తేగా చెప్పడానికి-మౌనంగా వుండిపోయాను.

తరువాత కొన్ని రోజులు ఆమె నా కంట పడలేదు. నెల రోజుల తర్వాత కనిపించి చెప్పింది తనకు పెళ్ళని. నా మనసు మూగవోయింది. "మన ప్రేమ...." అతి కష్టం మీద పలికాను. "నాకూ ఈ పెళ్ళి ఇష్టంలేదు. కానీ కేవలం ప్రేమతిని, ప్రేమ త్రాగి బతకలేం కదా! నీకు ఉద్యోగం వచ్చే వరకూ ఆగితే పెళ్ళి చేసుకునే వయసు దాటిపోతుంది. వయసైపోయాక చేసుకొని



ఏం లాభం? ఇందుకే ఇష్టం లేకున్నా ఈ పెళ్ళికి ఒప్పుకున్నాను గుడ్‌బై"- అంటూ ఆ అమ్మాయి వెళ్ళిపోయింది నేను చేతుల్లో ముఖం దాచుకున్నాను


"వయసైపోయాక పెళ్ళి చేస్కొని ఏం లాభం?" ఆ అమ్మాయి అన్న మాటలు నా చెవుల్లో గింగిర్లెత్తుతూ వున్నాయి ఇప్పుడు నా వయస్సు ఇరవైనాలుగు సంవత్సరాలు గవర్నమెంట్ లెక్క కంటే మూడు సంవత్సరాలు మించి పొయ్యాయి. ఈ దేశంలో కట్నకానుకలు లేకపోతే అమ్మాయిల పెళ్ళిళ్ళు కావు ఉద్యోగం లేకపోతే అబ్బాయికి పెళ్ళి అర్హతలేదు నా పెదాలపై శుష్కమైన నవ్వు విరిసింది

ఉద్యోగాల వేటలో విసిగివేసారిన నేను స్వయం ఉపాధి పథకాలపై దృష్టిసారించాను. గ్రామోదయ పథకంపై కలలు కన్నాను కానీ తల్లిదండ్రుల ఆదాయం పన్నెండు వేల రూపాయలకు మించకూడదని దాని రూలు ఇప్పుడు ప్యూనుకు కూడా సంవత్సరానికి పన్నెండు వేలు వస్తున్నాయి. మా నాన్న క్లర్కు నాకు ఆ పథకంలో అర్హతలేదని తేల్చేశారు వేరే ఏ పథకంలోనైనా అప్పివ్వమని బ్యాంకుల చుట్టూ తిరగసాగాను ఏదైనా స్థిరాస్తి వుంటే మాఫివ్వమని, లేదా ఎవరైనా స్యూరిటీ ఇవ్వాలనీ అన్నారు మేముండేదే అద్దె ఇంట్లో-ఇక స్థిరాస్థి ప్రసక్తేలేదు ఇక స్యూరిటీ ఇచ్చేంత పెద్ద మనుషులతో పరిచయమే వుంటే ఇంతవరకూ ఉద్యోగం లేకుండా ఎలా వుంటాను ?

బ్యాంకుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారిన నేను ఒక బలహీనక్షణంలో "నాలాంటి వాళ్ళకి కాక ఋణాలు ఇంకెవరికిస్తారంటూ" మేనేజరు చొక్కా పట్టుకున్నాను

తరువాత అరగంటకి నేను పోలీస్ స్టేషన్ లాకప్‌లో వున్నాను మధ్యాహ్నానికి నాన్న వచ్చాడు నన్ను విడిపించడానికి. ఆయన ముఖంలోకి చూడడానికి నాకు ధైర్యం చాలలేదు ఆయన మానసిక స్థితిని నేనూహించగలను తల్లిదండ్రులు తమ బిడ్డలు తమకన్నా వున్నతమైన పదవుల్లో వుండాలని కోరుకుంటారు కానీ నేను ?

ఇంటి దగ్గర అమ్మ నన్ను చూడగానే భోరుమని ఏడవసాగింది ఆఫీసరవుతాడనుకున్న కొడుకు నేరస్థుడైతే ఏ తల్లి మాత్రం తట్టుకోగలదు?



## ఒబెరాయ్ హోటళ్లు

ఒక సామాన్య గుమస్తాగా జీవితాన్ని ప్రారంభించి 31 హోటళ్లకు అధిపతి అయిన శ్రీ మోహన్‌సింగ్ ఒబెరాయ్ పేరు వినగానే మనకు ఫైవ్ స్టార్ హోటళ్లు జ్ఞాపకం వస్తాయి 90 సంవత్సరాల వయసులో కూడా ఆయన ఎంతో ఉత్సాహంగా తన వ్యాపారాలను పర్యవేక్షిస్తున్నారు ఆయన ఆధిపత్యంలోని హోటళ్లలో 15 వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారట సిమ్లాలోని సిసిల్ హోటల్లో నెలకు 40 రూపాయల వేతనంతో గుమస్తాగా జీవితాన్ని ప్రారంభించిన ఒబెరాయ్ అనతి కాలంలోనే హోటల్ యజమానిగా మారి 1938లో కలకత్తాలోని గ్రాండ్ హోటల్‌ని స్వాధీనం చేసుకుని తన వ్యాపారాన్ని కొనసాగించాడు అలా ప్రారంభించిన వ్యాపారం యీనాడు మూడు పూలు ఆరు కాయలుగా భాసిల్లుతోందంటే ఒబెరాయ్ కృషి ప్రశంసనీయమే!

## ఒక "ఓ.సి." కథ

మంచం మీద వెల్లికిలాపడుకున్న నా తల్లో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి తప్పెవరిది? మధ్య తరగతిలో వున్న నా తండ్రిదా? అసమర్థుడని ముద్రవేసుకున్న నాదా? లేక ఆర్థిక అసమానతల్ని రూపుమాపలేకపోతున్న ప్రభుత్వానిదా?

నా కోరికలన్నీ గాలిలో పెట్టిన దీపాల్లా అణగారిపోవడానికి కారణమెవరు? సమాజమా? పరిస్థితులా? ఎవరు ఎవరు కారణం?

పదిహేనేళ్ళు చదివిన చదువుకు విలువలేదు ఏదో సాధిస్తాడని చదివించిన తల్లిదండ్రుల రుణం తీర్చుకునే దారిలేదు నచ్చిన అమ్మాయిని పెళ్ళాడే ధైర్యం లేదు ఏమిటీ దౌర్భాగ్యం? ఈ లోపాలన్నీ నా పుట్టుకతో వచ్చాయా? పుట్టాక నేను సృష్టించుకున్నవా?

మరి పేదవాడైతే కూలి పనికిపోవచ్చు ధనవంతుడైతే జల్సాగా బ్రతకొచ్చు కాని తను మధ్య తరగతి వాడు అటు కూలి పనికి పోలేదు ఇటు జల్సాగా తిరగనూలేదు అటూ ఇటూ వూగే గా పటంలా తయారయ్యింది నా పరిస్థితి.

కాస్సేపటికి నా బుర్రలో ఒక ఆలోచ మెరిసి స్థిరంగా నిలిచిపోయింది మంచ మీద నుండి లేచి నేరుగా రిక్షా ఓనర్ సాంబయ్య దగ్గరికెళ్ళి రిక్షా ఒకటి బాడుగ తీసుకొని ఊర్లోకి బయలుదేరాను బ్రతుకుపోరాటంలో ఇది నా తొలిమెట్టు ఇప్పుడు నాకు డబ్బు సంపాదించాలనీ తల్లిదండ్రులను సుఖపెట్టాలనే పిచ్చి అ యాలేం లేవు పుట్టాను కాబట్టి బతకాలి బ్రతకడానికి ఏదో ఒక పని చెయ్యాలి

నేను మధ్యతరగతిలో పుట్టాను అక్కడి నుండి కిందికి దిగి రిక్షా తొక్కుతున్నాను 'రేపు పుట్టబోయే నా పిల్లలు ఏ తరగతికి చెందుతారు? ఏ పని చేస్తారు?' అన్న ఆలోచన రాగానే నాకు చెమటల్లు పట్టాయి తల విదిల్చి ఆ క్షణం నుండే భవిష్యత్తు గురించి ఆలోచించడం మానేయాలని ఒట్టేసుకున్నాను

రిక్షా పెడల్‌పై నా కాళ్ళు యాంత్రికంగా కదులుతున్నాయి రిక్షా భారంగా సాగుతోంది గమ్యం తెలియని నా జీవితంలా